ఎమ్మెల్సీ కవిత దీక్షకు మున్నూరు కాపుల మద్దతు



కవితకు మద్దతు తెలుపుతున్న మున్నూరు కాపుసంఘం మహాసభ అధ్యక్షుడు వేంకటేశ్వర్‌రావు, సప్పిడి శ్రీనివాస్

కూకట్‌పల్లి, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ కవిత బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ 72గంటల పాటు నిరాహార దీక్ష ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఇచ్చిన పిలుపునకు తెలంగాణ మున్నూరుకాపు మహాసభ తమ పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మహాసభ ఉపాధ్యక్షుడు రమేశ్, ఈసీ సభ్యులు జైపాల్‌రెడ్డి, సప్పిడిశ్రీనివాస్, భూషణ్ ఉష, పాతనగర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పల్లే శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ విగ్రహ ప్రతిష్ఠలో మాజీ కార్పొరేటర్



మూసాపేట జనతానగర్‌లోని కాశీ విశ్వనాథ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న తూము శ్రవణ్‌కుమార్

కూకట్‌పల్లి, ఆగస్టు4 (ఆంధ్రజ్యోతి): శ్రీకాశీ విశ్వనాథ అన్నపూర్ణ సమేతా రేణుకాచార్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు. మూసాపేట డివిజన్ జనతానగర్‌లో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం పూర్తిచేశారు. మాజీ కార్పొరేటర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తుకారం, నర్సింహా, ఆలయ కమిటీ సభ్యులు మారుతి, సంతోష్, కాశీనాథ్, సిద్దు, శివ పాల్గొన్నారు.

తైక్వాండో శిక్షణతో మనోధైర్యం : జూపల్లి



తైక్వాండోలో ప్రతిభకనబరచిన చిన్నారికి జ్ఞాపిక అందజేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు

కూకట్‌పల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు తైక్వాండోలో శిక్షణ తీసుకోవడం ద్వారా మనోధైర్యం పెరుగుతుందని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. పాపారాయుడు నగర్ లోని నయన్‌నేచర్ స్ప్రింగ్స్ అపార్ట్‌మెంట్ క్లబ్ హౌజ్‌లో తైక్వాండోలో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, బెల్ట్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రతీ నిత్యం ఉదయం, సాయంత్రం తమ ఆరోగ్యం కోసం ఒక గంట సమయం కేటాయించాలన్నారు. వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆస్‌బెస్టస్ కాలనీ అధ్యక్షుడు నరేశ్, అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాస్టర్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూస్ పంపిణీ



షూస్ పంపిణీ కార్యక్రమంలో కాంతారావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): చదువుకు పేదరికం అడ్డు కాకూడదని బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ కన్వీనర్ నర్వ పవన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీలోని భువనవిజయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం షూస్ పంపిణీ చేశారు. ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా విద్యార్థులు చదువుకోవడానికి కావాల్సిన సౌకర్యాలు, సామగ్రి అందజేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, నాయకులు నరేన్, తోట రమేష్, వినోద్, అంజిరెడ్డి, రేవతి, నాగలక్ష్మి, స్వర్ణ, ప్రేమ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం తప్పని తిప్పలు

- డిమాండ్ మేరకు ఐటీ కారిడార్‌కు లేని ఆర్టీసీ సర్వీసులు
- జేఎన్‌టీయూ వద్ద తీవ్ర రద్దీతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- సొంత వాహనాలతో రోడ్డు పైకి వస్తున్న టెకీలు
- ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయంటూ ఆవేదన



దిల్‌సుఖ్‌నగర్ డిపో బస్సు ఎక్కేందుకు ప్రయాణికుల ఇబ్బందులు



మియాపూర్-2 డిపో బస్సు ఎక్కుతున్న మహిళలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌కు తగినన్ని బస్సులను నడపడంలో ఆర్టీసీ అధికారులు విఫలమవుతున్నారు. విద్యార్థినులు, మహిళలకు ఫ్రీ బస్ కావడంతో కాస్త లేటయినా ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూస్తున్నారు. అయితే ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా సర్వీసులను నడవకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జేఎన్‌టీయూ నుంచి ఐటీ కారిడార్‌కు వెళ్లే ఉద్యోగులు ఎక్కువగా ఉండటంతో అందుకు తగ్గ విధంగా బస్సులను నడపడం లేదు. బస్సు వస్తే చాలు ఎక్కేందుకు మహిళా ఉద్యోగులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు.

జేఎన్‌టీయూ కేంద్రంగా సర్వీసులు నడపాలి..

ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉన్న జేఎన్‌టీయూ కేంద్రంగా ప్రయాణికులకు సరిపడా ఆర్టీసీ సర్వీసులను నడపాలి. ఇక్కడి నుంచి ప్రయాణికుల డిమాండ్‌ను దిల్‌సుఖ్‌నగర్, మియాపూర్ డిపో అధికారులు గుర్తించినా కూకట్‌పల్లి, జీడిమెట్ల, మెహిదీపట్నం డిపోలు గుర్తించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. హయత్‌నగర్ నుంచి జేఎన్‌టీయూ మీదుగా పటాన్‌చెరు, ఇస్నాపూర్ వరకు బస్సులు నడుస్తున్నాయి. అయితే జేఎన్‌టీయూ చౌరస్తా మీదుగా ఐటీ కారిడార్‌కు సర్వీసులు పెంచాల్సిన అవసరం ఉంది. లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్న ఐటీ కారిడార్‌కు అవసరమైన మేరకు సర్వీసులు పెంచితే వ్యక్తిగత వాహనాలు తగ్గే అవకాశం ఉంటుంది. ప్రజా రవాణా లేకపోవడంతో టూ వీలర్లు, కార్లు వేసుకొని రోడ్డు ఎక్కడంతో ఐదు కిలోమీటర్ల జర్నీకి గంటకు పైగా సమయం పడుతోందని టెకీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాచుపల్లి, నిజాంపేట్, ప్రగతినగర్ ప్రాంతాల నుంచి సర్వీసులు నడుస్తున్నా ఆయా ప్రాంతాల్లోనే బస్ ఫుల్ అవుతోంది. ఇవన్నీ జేఎన్‌టీయూ మీదుగానే ఐటీ కారిడార్‌కు వెళ్తున్నా ఇక్కడి ప్రయాణికులకు ప్రయోజనం ఉండటం లేదు. కనీసం జేఎన్‌టీయూ నుంచి హైటెక్ సిటీ రైల్వేస్టేషన్, శిల్పారామం వరకు షటిల్ తిప్పగలిగితే ఈ మార్గంలో డిమాండ్ తగ్గించవచ్చు. దానికితోడు జేఎన్‌టీయూ, ఎంఐజీ బస్టాపు, నెక్సస్ మాల్, మలేషియన్ టౌన్‌షిప్, నాలుగో ఫేజ్‌లో ఉన్న ప్రయాణికులు వినియోగించుకుంటారు.

కూకట్‌పల్లి రీజియన్‌లో..

కూకట్‌పల్లి ఆర్టీసీ రీజియన్‌లో కూకట్‌పల్లి, జీడిమెట్ల, మేడ్చల్, మియాపూర్-2, హెచ్‌సీయూ డిపోలు ఉన్నాయి. ఆయా పరిధిలోని ఆర్టీసీ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రయాణికుల అవసరాలు తీర్చేందుకు ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి. దీని ద్వారా ఇతర ప్రాంతాలకు నడుపుతున్న బస్సులను రద్దీ ఉండే మార్గాల్లో తిప్పడం వల్ల ప్రయాణికుల కష్టాలు తీర్చినవారవుతారు. దీనికి తోడు ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యను తగ్గించి ప్రజారవాణా వైపు మళ్లింపుతో ఆర్టీసీకి ఆదాయం కూడా సమకూరుతుంది. ఆ దిశగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పరీక్షల విభాగంలో అవకతవకలపై విచారణ జరపాలి

- జేఎన్‌టీయూ వైస్‌చాన్స్‌లర్‌కు విద్యార్థి సంఘాల వినతి
- బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్
- అవకతవకలపై నివేదిక ఇవ్వాలని డైరెక్టర్‌కు వీసీ ఆదేశం



వైస్‌చాన్స్‌లర్‌కు ఇచ్చిన ఫిర్యాదు ప్రతులను చూపుతున్న విద్యార్థులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ పరీక్షల విభాగంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల మూడు ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులను అకారణంగా ఫెయిల్ చేసిన పరీక్షల విభాగం అధికారులు, తాజాగా ప్రభుత్వ కళాశాలైన సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో 24 మందిని ఫెయిల్ చేశారని బాధిత విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్న తమకు నాన్ కన్వెన్షనల్ సోర్స్ ఆఫ్ ఎనర్జీ సబ్జెక్టులో సింగిల్ డిజిట్ మార్కులు రావడంపై ప్రిన్సిపాల్ ద్వారా పరీక్షల విభాగానికి విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. దీంతో సోమవారం విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీతో పాటు నగరంలోని బోజిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్(ఈసీఈ) ఫైనలియర్ చదువుతున్న సుమారు 20 మంది విద్యార్థినులు కూడా తాజాగా పరీక్షల విభాగం బాధిత వర్గాల్లో చేరినట్లు విద్యార్థి సంఘాల ప్రతినిధులు వీసీ దృష్టికి తీసుకువచ్చారు. వన్‌టైమ్ చాన్స్ పరీక్షలు నిర్వహించి రెండు నెలలవుతున్నా ఫలితాలను విడుదల చేయకపోవడంపై అభ్యర్థుల నుంచి సందేహాలు వ్యక్తమవుతున్నాయని వారు పేర్కొన్నారు.

అవకతవకలపై నివేదిక కోరిన వీసీ

పరీక్షల విభాగంలో జరిగిన అవతవకలపై విద్యార్థి సంఘాల ఫిర్యాదుకు వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి స్పందించారు. మూల్యాంకనంలో అవతవకలపై వెంటనే నివేదిక ఇవ్వాలని యూనివర్సిటీ ఎగ్జామ్ బ్రాంచ్ డైరెక్టర్ కృష్ణమోహన్ రావును ఆయన ఆదేశించారు. అలాగే, వన్‌టైం చాన్స్ పరీక్షా ఫలితాలు ఆలస్యం కావడానికి కారణాలేంటో నివేదికలో స్పష్టం చేయాలంటూ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. వీసీని కలిసిన అనంతరం విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాహుల్ నాయక్, బూర్ల సాయి తనూజ్ మాట్లాడుతూ.. పరీక్షల విభాగంపై విద్యార్థులు నమ్మకం కోల్పోకుండా మూల్యాంకనాన్ని పటిష్ఠం చేయాలని వీసీని కోరామన్నారు. అవతవకలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. వీసీని కలిసిన వారిలో పిల్లి సిద్ధార్థ, సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, ఆనంద్, జయరాం, సంతోష్, నితిన్ కుమార్, సంగెం సిరి, దిలీప్ తదితరులు ఉన్నారు

రాష్ట్ర పోలీస్ మీట్‌లో సైబరాబాద్‌కు 17 పతకాలు



పతకాలు సాధించిన సిబ్బందిని అభినందిస్తున్న సీపీ అవినాష్ మహంతి

- ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందించిన సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌లో సైబరాబాద్ పోలీసులు ప్రతిభ కనబర్చారు. జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు జరిగిన పోటీల్లో సైబరాబాద్ పోలీసు సిబ్బంది 17 మెడల్స్ సాధించారు. సోమవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అభినందించారు. 6 బంగారు పతకాలు, 7 వెండి పతకాలు, 4 బ్రౌంజ్ పతకాలు సాధించిన ఉద్యోగులను ఆయన ప్రశంసించారు. ఫోరెన్సిక్, వీడియోగ్రఫీ, సైబర్ అవేర్‌నెస్, యాంటీ సబోటేజ్, డాగ్ స్క్వాడ్, ఫొటోగ్రఫీ విభాగాల్లో పోలీస్ డ్యూటీ మీట్ జరిగిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ గజరావు భూపాల్, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, అడిషనల్ డీసీపీ రాంకుమార్, అడ్మిన్ డీసీపీ రవిచందన్ రెడ్డి, సీటీసీ ఏడీసీపీ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాంగ్‌రేప్ కేసులో యువకుడికి 25 ఏళ్ల జైలు

బౌద్ధనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): బాలికపై గ్యాంగ్‌రేప్ కేసులో ఓ యువకుడికి 25 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు చెప్పింది. చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ నామాలగుండుకు చెందిన కమలాకర శివకుమార్ అలియాస్ శివ(19) ప్రైవేట్ ఉద్యోగి. అదే ప్రాంతానికి చెందిన ఓ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. 2021 జనవరిలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో మరో ముగ్గురు స్నేహితులతో కలిసి బాలికను తన గదికి తీసుకువెళ్లి బెదిరించి గ్యాంప్ రేప్‌కు పాల్పడ్డారు. ఆ సమయంలో వీడియోలు, ఫొటోలు తీసి, ఎవరికైనా చెపితే వీటిని ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేస్తామని బెదిరించారు. అనారోగ్యం బారిన బాలికకు కుటుంబసభ్యులు వైద్యం చేయించిన తర్వాత ఆరా తీయగా తనపై నలుగురు యువకులు అత్యాచారం చేశారని తెలిపింది. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం కేసును నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. నాలుగు సంవత్సరాలు కోర్టు లో కేసు నడిచిన తర్వాత వాదోపవాదాలు విన్న నాంపల్లి 12వ అదనపు జడ్జి అనిత సోమవారం తీర్పునిచ్చారు. బాలికపై గ్యాంగ్‌రేప్ జరిగినట్లు నేరం రుజువు కావటంతో ప్రధాన నిందితుడు కమలాకర శివకుమార్ కు పోక్సో చట్టం కింద 25 ఏళ్ల జైలుశిక్ష, ఐదువేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించకుంటే మరో ఆరునెలల జైలుశిక్ష, ఐటీ చట్టం ప్రకారం రెండేళ్ల జైలుశిక్ష, ఐదువేల జరిమానా, జరిమా నా చెల్లించకుం టే మరో మూడునెలల సాధారణ జైలుశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు శివ కుమార్‌ను సోమవారం చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో మరో ముగ్గురు మైనర్లకు మూడేళ్ల జైలుశిక్ష విధించి వారిని జ్యువెనల్ హోంకు తరలించారు. బాధిత బాలికకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును అప్పటి దర్యాప్తు అధికారిగా ఏసీపీ వెంకటరమణ ప్రసుత్త కరీంనగర్ అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామిరెడ్డి, లీగల్ సపోర్ట్ కల్పన, సీడీఓ తులసీదాస్‌లు వ్యవహరించారు.



శివకుమార్, నిందితుడు

పిట్టలబస్తీ శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పిస్తాం

- కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



ఫతేనగర్, పిట్టల బస్తీలోని శ్మశానవాటిలో మౌలికవసతుల ఏర్పాట్లు పరిశీలిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): పిట్టల కులస్థుల శ్మశానవాటికలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. పిట్టల కులస్థులతో కలిసి బస్తీలోని శ్మశానవాటికను పరిశీలించారు. అక్కడ బర్నింగ్ రూమ్, వాష్‌రూమ్ (మరుగుదొడ్లు), వెయిటింగ్ హాల్, మంచినీటి సౌకర్యం, స్నానపు గదులు వంటి మౌలిక వసతులు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో స్థల పరిశీలన చేశారు. అందరికి సౌకర్యంగా ఉండే విధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దన్నారు. శ్మశానవాటిన అభివృద్ధికోసం ఇప్పటికే రూ.95లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏతః రాధాకృష్ణ, పిట్టలసంఘం రాష్ట్రనాయకులు గోపి, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపం వద్ద జెండా ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడో ఫేజ్ రమ్యగ్రౌండ్‌లో గణేష్ మండపం వద్ద సోమవారం ఓం కాషాయ జెండాను ఆవిష్కరించారు. శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించే ముందు జెండా ఆవిష్కరణ గావించడం ఆనవాయితీగా వస్తోందని ఆ సంఘం అధ్యక్షుడు కట్టా నరసింగరావు తెలిపారు. దాతల సహాయ సహకారాలతో ఈనెల 27వ తేదీ నుంచి సెప్టెంబరు 6 వరకు మావుటూరు షణ్ముక శర్మ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు అంకుర్పారణ చేశామన్నారు.



ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో ఓ ఇంట్లోకి చేరిన నీరు



పాపిరెడ్డినగర్‌లో వరద నీటిలో మునిగిన కార్లు



మూసాపేట కబీర్‌నగర్ నాలా వద్ద పర్యటిస్తున్న మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

భారీ వర్షం.. ప్రజల ఇక్కట్లు

హైదర్‌నగర్/కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. జేఎన్‌టీయూ టూ హైటెక్ సిటీ, కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్డులోని ఉషాముళ్లపూడి కమాన్ టూ గాజులరామారం, కైత్లాపూర్ టూ మూసాపేట్ మార్గాల్లో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆల్విన్‌కాలనీ తులసీనగర్‌లో రోడ్డుపై టూ వీలర్స్ కొట్టుకుపోయాయి. ధరణీనగర్‌లో ఇళ్లలోకి నీరు చేరిం ది. వివేకానందనగర్ వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో రోడ్లపై రాకపోకలకు వాహనదారులు అష్టకష్టాలు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విధులు ముగించుకొని ఇంటికి వచ్చే ఉద్యోగులు తడిసి ముద్దయ్యారు.

కూకట్‌పల్లి డివిజన్‌లో..

కూకట్‌పల్లి, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో కురిసిన వర్షంతో రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. శాంతినగర్, శేషాద్రినగర్, దేవీనగర్, ఏబీవీపురం, మైత్రినగర్, ప్రశాంత్‌నగర్, పాపారాయుడునగర్, పాపిరెడ్డికాలనీ, ఆస్‌బెస్టాస్‌కాలనీ, దీనబంధు కాలనీతో పలు కాలనీల్లో వరదనీరు ఉధృతంగా ప్రవహించింది.



వివేకానందనగర్ వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద పరిస్థితి

అనాథ శరణాలయానికి దిగంబర వ్యక్తి తరలింపు

కూకట్‌పల్లి, ఆగస్టు4 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై దిగంబరుడిగా ఉన్న ఓవ్యక్తిని శివానంద రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్ తెలిపారు. కూకట్‌పల్లి పరిధిలో రోడ్డుపై ఓ వ్యక్తి దుస్తులు లేకుండా పడి ఉండటంతో స్థానికుల సమాచారంతో వీవో అక్కడికి చేరుకున్నారు. ఆ వ్యక్తి నీరసంగా ఉండడంతో అతడికి వెంటనే దుస్తులు వేయించి అక్కడి అనాథ శరణాలయానికి తరలించారు. అనాథలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

జీహెచ్ఎంసీలో ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు అందాయని జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ నాలుగు, టౌన్‌ప్లానింగ్ మూడు చొప్పున ఫిర్యాదులు రావడంతో వాటిని ఆన్‌లైన్ చేసి సంబంధిత అధికారులకు పంపించారు.

అత్తింటి వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య

మదీన, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): అత్తింటివారి వేధింపులు భరించలేక నవ వధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బహదూర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఫలక్‌నుమా ఏసీపీ మహ్మద్ జావెద్, బహదూర్‌పురా సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన తౌహీద్ అలీ షేక్ కుటుంబ సభ్యులతో కలిసి నాలుగేళ్ల క్రితం నగరానికి వచ్చి కిషన్‌బాగ్‌లో నివాసముంటున్నాడు. రెండు నెలల క్రితం బిహార్ భాగల్‌పూర్‌కు చెందిన హసీనా ఖాతూన్(18)తో వివాహమైంది. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులందరూ నిద్రపోతున్న సమయంలో హసీనా ఇంట్లో ఉరేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు బహదూర్‌పురా పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. అత్తింటి వేధింపులతోనే తమ కూతురు హసీనా ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు బహదూర్‌పురా పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ మొగులమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు. స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు శివరాజ్‌గౌడ్, సీహెచ్ భాస్కర్, జాన్, మహేష్, బషీర్, విక్రమ్, ఆయుబ్, నరేష్, రఫీ, పాషా తదితరులు పాల్గొన్నారు.

వరదనీరు నిలిచిన ప్రాంతాల్లో పర్యటన..

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి రహదారులు వరదనీటితో నిండిపోయాయి. సమాచారం అందుకున్న కార్పొరేటర్ జీహెచ్ఎంసీ మాన్‌సూన్‌టీంతో కలిసి వరదనీరు ఎక్కువగా నిలిచిన ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు ఇబ్బందులు పడకుండా వరదనీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సాఫీగా వెళ్లేలా సూచనలు చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాన్‌సూన్ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి 3 ఫిర్యాదులు

చందానగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 3 ఫిర్యాదులు అందాయి. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

తుల్జాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

గచ్చిబౌలి, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం సందర్భంగా తారానగర్‌లోని తుల్జాభవాని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గురువారం పత్తి వస్త్రాలంకరణ, మూడవ శుక్రవారం అమ్మవారికి వస్త్రాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు. ప్రతిరోజూ సాయంత్రం లలితాసహస్రనామ పఠనం జరుగుతుందన్నారు. పూజల్లో పాల్గొనేవారు ఆలయ కమిటీని సంప్రదించాలని సూచించారు.


తుల్జాభవాని అమ్మవారు

ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మెట్రో వాటర్స్ చందానగర్ జనరల్ మేనేజర్ కృష్ణను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. చిన్నపాటి వర్షాలకు సైతం నాలాలు పొంగి పొర్లుతున్నాయని, వాటిని శుభ్రం చేయాలని కోరారు. నాలాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


వాటర్‌వర్క్స్ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న జగదీశ్వర్‌గౌడ్

మానసిక ఆరోగ్యం సరిగా లేని మహిళ ఆత్మహత్య

చందానగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడంతో పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెమన్నరెడ్డికాలనీలో నివసించే అమరేందర్‌రెడ్డి భార్య దండ శోభ(36) కొన్ని సంవత్సరాల నుంచి మానసిక అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో ఆగస్టు 1న రాత్రి పురుగుల మందు తాగింది. భర్త అమరేందర్‌రెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందింది. మృతురాలి తండ్రి కటం గోవిందరెడ్డి చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా, మృతురాలికి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ద్విచక్రవాహన దొంగ అరెస్ట్

మియాపూర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): మియాపూర్ ప్రాంతంలో ఓ ఇంట్లో చొరబడి ఇంటి డాక్యుమెంట్లతో పాటు ద్విచక్రవాహనం చోరీ చేసిన దొంగను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి చోరీ చేసిన వాహనంతో పాటు ఇంటి పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ మైత్రినగర్‌కు చెందిన రవి తన బైక్, ఇంటి పత్రాలు చోరీకి గురికావడంతో గత నెల 23న మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వేలిముద్రల ఆధారంగా జూబ్లీహిల్స్ ప్రాంతానికి చెందిన గణపతిరావును విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడు. నిందితుడు దీప్తిశ్రీనగర్‌లోని దత్తాత్రేయ పీఠంలోనూ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.


నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

పొదుపు సంఘాలపై ప్రత్యేక దృష్టి

- మహిళల ఆర్థికాభివృద్ధికి అధికారుల చర్యలు
- భారీ సంఖ్యలో కొత్త వారికి అవకాశం
- నూతన సంఘాల ఏర్పాటుకు ముమ్మర కసరత్తు

గచ్చిబౌలి, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మహిళా పొదుపు సంఘాల సంఖ్యను పెంచేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశపెడుతోంది. ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఆసక్తి గల మహిళలకు ఏ రంగాల్లో రాణిస్తారనే అంశాలను పరిగణలోకి తీసుకొని వారి అభిరుచి మేరకు కావాల్సిన రుణాల కోసం బ్యాంకు అధికారులకు జీహెచ్ఎంసీ అధికారులు రికమండ్ చేస్తున్నారు. దాంతో వారు లాభాలు వచ్చే వ్యాపారాలను ఎంచుకొని స్వశక్తితో ఎదగడానికి పొదుపు సంఘాలు ఉపయోగపడుతున్నాయని పలువురు మహిళలు చెబుతున్నారు. ఇలా గత సంవత్సరం సుమారు 260 సంఘాలకు రూ.24కోట్ల 96 లక్షలు వివిధ బ్యాంకుల నుంచి రుణాలు అందజేశారు.

పకడ్బందీగా కొత్త సంఘాల ఏర్పాటు

గతంలో బ్యాంకు రుణాలు తీసుకొని ఎగవేసిన సంఘాల గురించిన సమాచారం మా దృష్టికి వచ్చింది. అయితే ప్రస్తుతం పకడ్బందీగా సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఇతర రాష్ట్రాల వారితో సంఘాలను ఏర్పాటు చేసి రుణాలు తీసుకొని ఎగవేసిన సంఘటనలు ఉన్నాయి. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. సంఘంలో సభ్యులుగా చేరాలనుకునే వారికి ఆధార్ లేదా రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నాం.

- నాగమల్లీశ్వరి, ప్రాజెక్టు అధికారి, శేరిలింగంపల్లి సర్కిల్



రుణాలు తీసుకుంటున్న చిరువ్యాపారులు

రుణాలు తీసుకున్న వారిలో చాలామంది చిరువ్యాపారాలు చేస్తున్నారని, వారంతా కష్టపడి కుటుంబ పోషణలో భాగస్వాములు అవుతున్నారని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. కిరాణా షాపులు, కూరగాయల దుకాణాలు, ఐస్‌క్రీమ్ పార్లర్లు, టిఫిన్ బండ్లు, టీ దుకాణాలు, దుస్తుల వ్యాపారాలు, గాజుల వ్యాపారాలు, టైలరింగ్ తదితర చిరువ్యాపారాలు చేస్తున్నవారు ముందుకు వచ్చి రుణాలు తీసుకొంటున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి పరిధిలో ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు 103 సంఘాలకు రూ.10 కోట్ల రుణాలను అందించినట్లు సంబంధిత అధికారులు వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని ప్రకటించిన క్రమంలో అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది డిసెంబర్ వరకు సుమారు 2 వేల కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఉన్నాయి. అందులో భాగంగానే ఇప్పటి వరకు దాదాపు 100 కొత్త సంఘాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. 18 సంవత్సరాల నుంచి 58 సంవత్సరాల లోపు వయసున్న మహిళలను 10 మందిని ఒక గ్రూపుగా ప్రకటిస్తూ వారికి శిక్షణ ఇస్తున్నారు. కొత్త సంఘాలకు స్థానికత అవసరం ఉందని, అందుకు ఆధార్ లేదా రేషన్ కార్డు ఆధారంగా కొత్త సంఘాల ఏర్పాటు జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.


బ్యాంకు లోన్‌తో కిరాణా షాపు నిర్వహిస్తున్న పొదుపు సంఘం సభ్యురాలు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ, ఫేజ్-1,2 పెట్రోల్ పంపు నుంచి పైపులైను రోడ్డు కల్వర్ట్ వరకు, ఏఎస్‌రాజునగర్ కాలనీలో రూ.కోటి 46లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీరోడ్డు పనులకు కార్పొరేటర్ రోజాదేవితో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడకుండా ముందుకెళ్తున్నామని ఆయన వివరించారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిచడంతో పాటు అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా అధికారులను అప్రమత్తం చేస్తామన్నారు.


వివేకానందనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

పరీక్షల్లో అవకతవకలపై విచారణ జరపాలి

- జేఎన్‌టీయూ వైస్‌చాన్స్‌లర్‌కు విద్యార్థి సంఘాల వినతి
- బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్
- అవకతవకలపై నివేదిక ఇవ్వాలని డైరెక్టర్‌కు వీసీ ఆదేశం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ పరీక్షల విభాగంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల మూడు ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులను అకారణంగా ఫెయిల్ చేసిన పరీక్షల విభాగం అధికారులు, తాజాగా ప్రభుత్వ కళాశాలైన సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో 24 మందిని ఫెయిల్ చేశారని బాధిత విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్న తమకు నాన్ కన్వెన్షనల్ సోర్స్ ఆఫ్ ఎనర్జీ సబ్జెక్టులో సింగిల్ డిజిట్ మార్కులు రావడంపై ప్రిన్సిపాల్ ద్వారా పరీక్షల విభాగానికి విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. దీంతో సోమవారం విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీతో పాటు నగరంలోని బోజిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్(ఈసీఈ) ఫైనలియర్ చదువుతున్న సుమారు 20 మంది విద్యార్థినులు కూడా తాజాగా పరీక్షల విభాగం బాధిత వర్గాల్లో చేరినట్లు విద్యార్థి సంఘాల ప్రతినిధులు వీసీ దృష్టికి తీసుకువచ్చారు. వన్‌టైమ్ చాన్స్ పరీక్షలు నిర్వహించి రెండు నెలలవుతున్నా ఫలితాలను విడుదల చేయకపోవడంపై అభ్యర్థుల నుంచి సందేహాలు వ్యక్తమవుతున్నాయని వారు పేర్కొన్నారు.


ఫిర్యాదు ప్రతులను చూపుతున్న విద్యార్థులు

అవకతవకలపై నివేదిక కోరిన వీసీ

పరీక్షల విభాగంలో జరిగిన అవతవకలపై విద్యార్థి సంఘాల ఫిర్యాదుకు వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి స్పందించారు. మూల్యాంకనంలో అవతవకలపై వెంటనే నివేదిక ఇవ్వాలని యూనివర్సిటీ ఎగ్జామ్ బ్రాంచ్ డైరెక్టర్ కృష్ణమోహన్ రావును ఆయన ఆదేశించారు. అలాగే, వన్‌టైం చాన్స్ పరీక్షా ఫలితాలు ఆలస్యం కావడానికి కారణాలేంటో నివేదికలో స్పష్టం చేయాలంటూ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. వీసీని కలిసిన అనంతరం విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాహుల్ నాయక్, బూర్ల సాయి తనూజ్ మాట్లాడుతూ.. పరీక్షల విభాగంపై విద్యార్థులు నమ్మకం కోల్పోకుండా మూల్యాంకనాన్ని పటిష్టం చేయాలని వీసీని కోరామన్నారు. అవతవకలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. వీసీని కలిసిన వారిలో పిల్లి సిద్ధార్థ, సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, ఆనంద్, జయరాం, సంతోష్, నితిన్ కుమార్, సంగెం సిరి, దిలీప్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల కోసం 'విజిట్ ఉర్దూ యూనివర్సిటీ'

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఉర్దూ మీడియం విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) "విజిట్ ఉర్దూ యూనివర్సిటీ" పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించింది. వర్సిటీ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్ మాట్లాడుతూ.. ఉర్దూ మీడియంలో చదివే విద్యార్థులు ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలు, మనూ అల్యుమినీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఓ రోజంతా వర్సిటీలో పర్యటించి అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అజీజ్ అలీ ఖురేషి, డాక్టర్ మహ్మద్ ముస్తఫా అలీ సర్వానీ, నాసిర్‌హుస్సేన్‌తో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై కార్యక్రమం

మనూ ఆడిటోరియంలో సోమవారం మహిళా సాధికారతపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. మనూ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్, నీతి ఆయోగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన సిబ్బందిని అభినందిస్తున్న సీపీ అవినాష్ మహంతి

రాష్ట్ర పోలీస్ మీట్‌లో సైబరాబాద్‌కు 17 పతకాలు

- ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందించిన సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌లో సైబరాబాద్ పోలీసులు ప్రతిభ కనబర్చారు. జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు జరిగిన పోటీల్లో సైబరాబాద్ పోలీసు సిబ్బంది 17 మెడల్స్ సాధించారు. సోమవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అభినందించారు. 6 బంగారు పతకాలు, 7 వెండి పతకాలు, 4 బ్రౌంజ్ పతకాలు సాధించిన ఉద్యోగులను ఆయన ప్రశంసించారు. ఫోరెన్సిక్, వీడియోగ్రఫీ, సైబర్ అవేర్‌నెస్, యాంటీ సబోటేజ్, డాగ్ స్క్వాడ్, ఫొటోగ్రఫీ విభాగాల్లో పోలీస్ డ్యూటీ మీట్ జరిగిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ గజరావు భూపాల్, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, అడిషనల్ డీసీపీ రాంకుమార్, అడ్మిన్ డీసీపీ రవిచందన్ రెడ్డి, సీటీసీ ఏడీసీపీ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులతో నవవధువు ఆత్మహత్య

మదీన, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): అత్తింటివారి వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బహదూర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఫలక్‌నుమా ఏసీపీ మహ్మద్ జావెద్, బహదూర్‌పురా సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన తౌహీద్ అలీ షేక్ కుటుంబ సభ్యులతో కలిసి నాలుగేళ్ల క్రితం నగరానికి వచ్చి కిషన్‌బాగ్‌లో నివాసముంటున్నాడు. రెండు నెలల క్రితం బిహార్ భాగల్‌పూర్‌కు చెందిన హసీనా ఖాతూన్(18)తో వివాహమైంది. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులందరూ నిద్రపోతున్న సమయంలో హసీనా ఇంట్లో ఉరేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు బహదూర్‌పురా పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. అత్తింటి వేధింపులతోనే తమ కూతురు హసీనా ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు బహదూర్‌పురా పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాంగ్ రేప్ కేసులో యువకుడికి 25 ఏళ్ల జైలు

బౌద్ధనగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): బాలికపై గ్యాంగ్‌రేప్ కేసులో ఓ యువకుడికి 25 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు చెప్పింది. చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ నామాలగుండుకు చెందిన కమలాకర శివకుమార్ అలియాస్ శివ(19) ప్రైవేట్ ఉద్యోగి. అదే ప్రాంతానికి చెందిన ఓ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. 2021 జనవరిలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో మరో ముగ్గురు స్నేహితులతో కలిసి బాలికను తన గదికి తీసుకువెళ్లి బెదిరించి గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. ఆ సమయంలో వీడియోలు, ఫొటోలు తీసి, ఎవరికైనా చెపితే వీటిని ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేస్తామని బెదిరించారు. అనారోగ్యం బారిన బాలికకు కుటుంబసభ్యులు వైద్యం చేయించిన తర్వాత ఆరా తీయగా తనపై నలుగురు యువకులు అత్యాచారం చేశారని తెలిపింది. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం కేసును నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. నాలుగు సంవత్సరాలు కోర్టులో కేసు నడిచిన తర్వాత వాదోపవాదాలు విన్న నాంపల్లి 12వ అదనపు జడ్జి అనిత సోమవారం తీర్పునిచ్చారు. బాలికపై గ్యాంగ్‌రేప్ జరిగినట్లు నేరం రుజువు కావటంతో ప్రధాన నిందితుడు కమలాకర శివకుమార్‌కు పోక్సో చట్టం కింద 25 సంవత్సరాల జైలుశిక్ష, ఐదువేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించకుంటే మరో ఆరునెలల జైలుశిక్ష, ఐటీ చట్టం ప్రకారం రెండేళ్ల జైలుశిక్ష, ఐదువేల జరిమానా, జరిమానా చెల్లించకుంటే మరో మూడునెలల సాధారణ జైలుశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు శివకుమార్‌ను సోమవారం చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో మరో ముగ్గురు మైనర్లకు మూడు సంవత్సరాల జైలుశిక్ష విధించి వారిని జ్యువెనల్ హోంకు తరలించారు. బాధిత బాలికకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును అప్పటి దర్యాప్తు అధికారిగా ఏసీపీ వెంకటరమణ ప్రసుత్త కరీంనగర్ అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామిరెడ్డి, లీగల్ సపోర్ట్ కల్పన, సీడీఓ తులసీదాస్‌లు వ్యవహరించారు.


శివకుమార్, నిందితుడు

భారీ వర్షం.. ట్రాఫిక్ అవస్థలు



మియాపూర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు గంటల తరబడి రోడ్లపైనే నిలిచిపోయారు. మియాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి చందానగర్, లింగంపల్లి, గోపన్‌పల్లి, నల్లగండ్ల, కొండాపూర్, రాయదుర్గం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. సాయంత్రం కావడంతో విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లి వచ్చే ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. రోడ్లపై భారీ స్థాయిలో వరద నీరు చేరడంతో కొన్ని ప్రాంతాల్లో మాన్‌సూన్ టీమ్స్ సైతం ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.



గచ్చిబౌలిలో భారీ వర్షం కారణంగా స్తంభించిన ట్రాఫిక్, రోడ్లపై నిలిచిన నీరు


మియాపూర్‌లో జాతీయ రహదారిపై నిలిచిన వర్షం నీరు


చందానగర్‌లో..



పతకాలు సాధించిన సిబ్బందిని అభినందిస్తున్న సీపీ అవినాష్ మహంతి

రాష్ట్ర పోలీస్ మీట్‌లో సైబరాబాద్‌కు 17 పతకాలు

- ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందించిన సీపీ మహంతి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌లో సైబరాబాద్ పోలీసులు ప్రతిభ కనబర్చారు. జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు జరిగిన పోటీల్లో సైబరాబాద్ పోలీసు సిబ్బంది 17 మెడల్స్ సాధించారు. సోమవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అభినందించారు. 6 బంగారు పతకాలు, 7 వెండి పతకాలు, 4 బ్రౌంజ్ పతకాలు సాధించిన ఉద్యోగులను ఆయన ప్రశంసించారు. ఫోరెన్సిక్, వీడియోగ్రఫీ, సైబర్ అవేర్‌నెస్, యాంటీ సబోటేజ్, డాగ్ స్క్వాడ్, ఫొటోగ్రఫీ విభాగాల్లో పోలీస్ డ్యూటీ మీట్ జరిగిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ గజరావు భూపాల్, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, అడిషనల్ డీసీపీ రాంకుమార్, అడ్మిన్ డీసీపీ రవిచందన్ రెడ్డి, సీటీసీ ఏడీసీపీ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యా కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి

కొంపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆకునూరి

పేట్ బషీరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి పురపాలక సంఘంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సోమవారం అధికారులు, శాఖ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యాకమిటీ, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. ఈసందర్భంగా పాఠశాలలో నెలకొన్న వంటగది, మూత్రశాలలు, తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.



ప్రజావాణికి హాజరైన కాలనీ వాసులతో సమావేశమైన డీసీ నర్సింహ

జంట సర్కిళ్లలో ప్రజావాణికి 24 దరఖాస్తులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలని ప్రజల నుంచి 24 దరఖాస్తులు వచ్చాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 6, టౌన్ ప్లానింగ్, ఎంటమాలజీ, యూబీడీ, పారిశుధ్య విభాగాలకు ఒక్కో దరఖాస్తు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 10, టౌన్‌ప్లానింగ్, విద్యుత్ విభాగాలకు రెండేసి చొప్పున దరఖాస్తులు వచ్చాయని డీసీ మల్లారెడ్డి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలియజేశారు.



కుత్బుల్లాపూర్ జలమండలి ఎదుట ఆందోళన చేస్తున్న సుభాష్‌నగర్ వాసులు

తాగునీటి సమస్య పరిష్కరించాలి

పేట్ బషీరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : తాగునీరు రావడంలేదని రంగారెడ్డినగర్ డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయం ఎదుట సుభాష్‌నగర్ కార్పొరేటర్ హేమలతసురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలు కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సుభాష్‌నగర్ డివిజన్‌లోని సూరారం కాలనీ, కృషి కాలనీ, పుష్పగిరి బస్తీ, సాయిబాబానగర్, పాండుబస్తీ, శివహిల్స్, శివాలయనగర్, అల్లూరి సీతారామరాజునగర్, వీడీఆర్‌కాలనీతో పాటు పలు బస్తీలలో పది రోజులకు ఒకసారి తాగునీరు వస్తుందని, వచ్చే నీరుకూడా సన్నగా వస్తోందని, దీంతో నీరు సరిపోక ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని మహిళలు అధికారుల తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జీఎం మాధవికి స్థానికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈవిషయంపై జీఎం మాధవిని వివరణ కోరగా... మోటర్ల రిపేరుతో సమస్య తలెత్తిందని, రేపటి నుంచి తప్పనిసరిగా రోజు విడిచి రోజు నీటిని విడుదల చేస్తామని తెలిపారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు

నిజాంపేటలో సీసీ రోడ్డు ప్రారంభం

నిజాంపేట, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 31,33వ డివిజన్‌లలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. గతంలో ఈ రోడ్డు సమస్యపై డివిజన్ వాసులు ఆయనను కలిసి విన్నవించుకోగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఈరోడ్డును వేయించారని హన్మంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జీవన్‌రెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాసరావు, నర్సింహరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



పోటీలలో గెలుపొందిన కప్పుతో క్రికెట్‌జట్టు

పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి: ప్రశాంత్

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : వయసుతో పనిలేకుండా ఆరోగ్యం కోసం ఇప్పుడు ఆటల వైపు మొగ్గు చూపుతున్నారని క్రికెట్ మాస్టర్ ప్రశాంత్ అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ జయరాంనగర్‌లో సెయింట్ మోజెస్ క్రికెట్ అకాడమీలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు నాలుగు జట్లుగా ఏర్పడి ఆటలు ఆడారు. క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్టుకు ఆయన రూ.10వేల నగదు, కప్పు, రన్నర్‌గా నిలిచిన వారికి రూ.5 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ, పిల్లలను చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ప్రోత్సహించాలని తెలిపారు.

వైద్యుడు లేక అందని వైద్యం..!

- కుత్బుల్లాపూర్ పీహెచ్‌సీకి మూడు నెలలు కావస్తున్నా ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీ
- ఇబ్బందులు పడుతున్న రోగులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కుత్బులాపూర్ నియోజకవర్గ కేంద్రం సీపీఆర్‌కాలనీలోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుడు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్‌ల పరిధిలోని 22 బస్తీలు, కాలనీల ప్రజలకు ఇక్కడ వైద్య సేవలను అందిస్తారు. అయితే ఇక్కడ విధులు నిర్వహించే డా.కౌషిక్‌కు గాంధీ వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జూన్ 1న పదోన్నతి రావడంతో వెళ్లిపోయాడు. అప్పటి నుంచి నేటి వరకు మూడు నెలలు కావస్తున్నా ఇప్పటికీ మరొక వైద్యుడిని ఇక్కడ కేటాయించలేదు. నెలల తరబడి ఇక్కడి డాక్టర్ కుర్చీ ఖాళీగా దర్శనమిస్తుంది. ఇప్పటి వరకు ఈ వైద్యశాలలో 600కు పైగా డెలివరీలు చేసేవారని, ఇప్పుడు డెలివరీతో పాటు పెద్ద రోగాలతో వచ్చే వారిని ఇతర ఆస్పత్రులకు పంపిస్తున్నట్లు సమాచారం. ఎప్పటికీ రోగులతో కిటకిటలాడే ఆస్పత్రి ప్రాంగణం ప్రధాన వైద్యుడు లేకపోవడంతో వెలవెలబోతోంది. దీంతో ప్రాథమిక చికిత్స కోసం ఇక్కడికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్న, చిన్న జబ్బులతో వచ్చే వారికి స్టాఫ్ నర్స్ ఇతర సిబ్బంది పరీక్షించి మందులను ఇస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. డెలివరీ, ఇతర ముఖ్యమైన జబ్బులతో వచ్చే వారిని షాపూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా మల్కాజ్‌గిరిలోని వైద్యశాలకు పంపిస్తున్నట్లు సమాచారం.



కుత్బుల్లాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం



ఖాళీగా దర్శనమిస్తున్న ప్రధాన వైద్యుడి కుర్చీ



ఖాళీగా ఉన్న బెడ్లు

సిబ్బందీ తక్కువే..

సీపీఆర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒక ప్రధాన వైద్యుడు, ఇద్దరు స్టాఫ్ నర్స్‌లు, ఐదుగురు ఏఎన్‌ఎంలు, ముగ్గురు సపోర్టింగ్ స్టాఫ్ ఉండాలి. కానీ ప్రధాన వైద్యుడితో పాటు ఒక ఏఎన్‌ఎం, ఇద్దరు స్టాఫ్ నర్స్‌ల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అసలే వర్షాకాలం ప్రారంభమవుతుండడంతో సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.



రోగులు లేక వెలవెలబోతున్న ఆస్పత్రి ప్రాంగణం

గ్యాంగ్‌రేప్ కేసులో యువకుడికి 25 ఏళ్ల జైలు

బౌద్ధనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): బాలికపై గ్యాంగ్‌రేప్ కేసులో ఓ యువకుడికి 25 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు చెప్పింది. చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ నామాలగుండుకు చెందిన కమలాకర శివకుమార్ అలియాస్ శివ(19) ప్రైవేట్ ఉద్యోగి. అదే ప్రాంతానికి చెందిన ఓ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. 2021 జనవరిలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో మరో ముగ్గురు స్నేహితులతో కలిసి బాలికను తన గదికి తీసుకువెళ్లి బెదిరించి గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. ఆ సమయంలో వీడియోలు, ఫొటోలు తీసి, ఎవరికైనా చెపితే వీటిని ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేస్తామని బెదిరించారు. అనారోగ్యం బారిన బాలికకు కుటుంబసభ్యులు వైద్యం చేయించిన తర్వాత ఆరా తీయగా తనపై నలుగురు యువకులు అత్యాచారం చేశారని తెలిపింది. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం కేసును నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. నాలుగు సంవత్సరాలు కోర్టులో కేసు నడిచిన తర్వాత వాదోపవాదాలు విన్న నాంపల్లి 12వ అదనపు జడ్జి అనిత సోమవారం తీర్పునిచ్చారు. బాలికపై గ్యాంగ్ రేప్ జరిగినట్లు నేరం రుజువు కావటంతో ప్రధాన నిందితుడు కమలాకర శివకుమార్‌కు పోక్సో చట్టం కింద 25 ఏళ్ల జైలుశిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించకుంటే మరో ఆరునెలల జైలుశిక్ష, ఐటీ చట్టం ప్రకారం రెండేళ్ల జైలుశిక్ష, ఐదువేల జరిమానా, జరిమా నా చెల్లించకుం టే మరో మూడునెలల సాధారణ జైలుశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు శివ కుమార్‌ను సోమవారం చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో మరో ముగ్గురు మైనర్లకు మూడేళ్ల జైలుశిక్ష విధించి వారిని జ్యువెనల్ హోంకు తరలించారు. బాధిత బాలికకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును అప్పటి దర్యాప్తు అధికారిగా ఏసీపీ వెంకటరమణ ప్రస్తుత కరీంనగర్ అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామిరెడ్డి, లీగల్ సపోర్ట్ కల్పన, సీడీఓ తులసీదాస్‌లు వ్యవహరించారు.



శివకుమార్, నిందితుడు

అత్తింటి వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య

మదీన, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): అత్తింటివారి వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బహదూర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఫలక్‌నుమా ఏసీపీ మహ్మద్ జావెద్, బహదూర్‌పురా సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన తౌహీద్ అలీ షేక్ కుటుంబ సభ్యులతో కలిసి నాలుగేళ్ల క్రితం నగరానికి వచ్చి కిషన్‌బాగ్‌లో నివాసముంటున్నాడు. రెండు నెలల క్రితం బిహార్ భాగల్‌పూర్‌కు చెందిన హసీనా ఖాతూన్(18)తో వివాహమైంది. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులందరూ నిద్రపోతున్న సమయంలో హసీనా ఇంట్లో ఉరేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు బహదూర్‌పురా పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. అత్తింటి వేధింపులతోనే తమ కూతురు హసీనా ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు బహదూర్‌పురా పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సీపీఐ కార్యకర్తలతో కలిసి మహాసభల పోస్టర్‌ను విడుదల చేస్తున్న శ్రీనివాస్

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి

సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్

దుండిగల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, సమ సమాజమే లక్ష్యంగా ఆవిర్భవించి అనేక త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు 4 రోజుల పాటు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని మహారాజ గార్డెన్స్‌లో జరుగనున్న సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన నిజాంపేటలో సోమవారం విడుదల చేశారు. గడిచిన మూడేళ్లలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలను వెలుగులోకి తీసుకురావడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని 200 సీట్లకు కట్టడి చేయడంలో కూడా విజయం సాధించామని ధీమా వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మికుల వేతనాల పెంపుకోసం సీపీఐ రాజీలేని పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. అయితే అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తుందన్నారు. ఇందుకు మరింత పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలకు సన్నద్ధం కానున్నామని, ఈ మహాసభల వేదికగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యాదయ్య, దస్తగిరి, నర్సమ్మ, భాగ్యమ్మ, పుష్పమ్మ, యాదమ్మ, అమృతమ్మ, లక్ష్మమ్మ, సైదులు, వెంకన్న, కృష్ణ, నాగయ్య తదితరులున్నారు.

ప్రభుత్వ స్థలాల కబ్జాలపై దృష్టిపెట్టండి

కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి

దుండిగల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఉన్న దేవాదాయ శాఖ భూములు, కమ్యూనిటీ హాళ్లు, బాచుపల్లిలోని కౌసల్యకాలనీలో ప్రభుత్వ భూమి కబ్జా, గాజులరామారంలోని టీఎస్ఐఐసీకి చెందిన భూములపై దృష్టి సారించి ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా తగిన చర్యలు తీసుకుని ఆక్రమాలను నిరోధించే విధంగా చూడాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డితో కలిసి మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరికి సోమవారం విన్నవించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్, కొంపల్లి, నిజాంపేట, కుత్బుల్లాపూర్, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న బహదూర్‌పల్లి, దొమ్మరపోచంపల్లి, కైసర్‌నగర్, బాచుపల్లి డబుల్ బెడ్రూం ప్రాంతాల్లో అంగన్‌వాడి కేంద్రం బస్తీ దవాఖాన, చౌక ధరల దుకాణాలు వంటి వాటిని ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మూసివేసిన వాటర్ ప్లాంట్‌ను తెరిపించండి

జీడిమెట్ల, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): కుటుంబ పోషణ కోసం, చెవుడు, మూగ వ్యాధితో బాధపడుతున్న యువకుడు నడుపుకుంటున్న వాటర్ ప్లాంట్‌ను అధికారులు మూసివేయడం అన్యాయమని, తక్షణమే తెరిపించండని బీజేపీ అర్బన్‌జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి కోరారు. జగద్గిరిగుట్ట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పున్నారెడ్డి కుమారుడు ఉదయ్ డిగ్రీ పూర్తిచేసి బతుకు దెరువు కోసం వాటర్ ప్లాంట్‌ను నడుపుకుంటున్నాడు. బీఆర్ఎస్ నాయకులు కొందరు, తన తండ్రిపై రాజకీయం కక్షకట్టి వాటర్ ప్లాంట్‌ను మూసివేయించారని పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ సుజాతకు వినతి పత్రం అందచేశారు. మండల పరిధిలో అనేక వాటర్ ప్లాంట్‌లు నడుస్తున్నాయని, వాటిపై చర్యలు తీసుకోని అధికారులు కేవలం రాజకీయ కక్షతో చేస్తున్న పనులకు సహకరించవద్దన్నారు. అధికారులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలన్నారు.



గాజులరామారం రోడ్డులో నీటిలో నుంచి వెళ్తున్న పెట్రోలింగ్ వాహనం



బస్సు దిగి తప్పని పరిస్థితిలో వర్షంలో వెళ్తున్న యువతులు



గాజులరామారం రోడ్డు సీఎంఆర్ కళాశాల రోడ్డులో వరద నీరు



బౌరంపేట రోడ్డులో భారీగా నిలిచిన వాహనాలు

భారీ వర్షం.. అతలాకుతలం

కుత్బుల్లాపూర్ జోన్ బృందం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధి లో సోమవారం సాయంత్రం 4 గంటలకు వర్షం మొదలై రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసింది. దీంతో పాఠశాలల నుంచి ఇంటికి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాయంత్రం వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వారు ఇంటికి చేరుకునేందుకు నానా అవస్థలు పడ్డారు. రహదారులపై వరద నీరు, మురుగునీటితో వరదలు పారుతుండడంతో ఎక్కడ గుంతలున్నాయోనని బిక్కుబిక్కుమంటూ పాదచారులు, వాహనదారులు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు నీరంతా పొంగి పొర్లడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లింది. సూరారం బౌరంపేట ఎక్స్ రోడ్డులో డీఆర్ఎకే కళాశాల వద్ద దాదాపు రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గంటకు పైగా వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. ఈ భారీ వర్షంతో అక్కడ పరిస్థితి జఠిలంగా మారింది. చింతల్ డివిజన్ సీఎంఆర్ పాఠశాల వద్ద రోడ్డుపై మోకాళ్లలోతు నీరు చేరి రాకపోకలు సాగలేదు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీఎల్లమ్మ దేవాలయం, పద్మానగర్ రింగురోడ్డు, భగత్‌సింగ్‌నగర్లలో వరద నీటితో రోడ్లన్నీ జలమ యమయ్యాయి. గాజులరామారం మహదేవపురంలో రోడ్డుపై నీరు నిలువడంతో చెరువులను తలపించాయి. వాహనాల టైర్ల వరకు మునిగిపోవడంతో ఇంజిన్‌లలోకి నీరు చేరి వాహనాలన్నీ నిలిచి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.



కొంపల్లి కమాన్ నుంచి గ్రామానికి వెళ్లే రహదారిలో నిలిచిన నీరు



ప్రగతినగర్‌లో మోకాళ్లలోతు నీటిలోంచి వెళ్తున్న పాదచారి



కొంపల్లి జయభేరి కాలనీలో వరద నీటితో చెరువును తలపిస్తున్న రోడ్డు

బాచుపల్లి రోడ్డులో భారీగా నిలిచిన వాహనాలు

నిజాంపేట, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ నుంచి బాచుపల్లి, మియాపూర్ రోడ్డులో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కిలో మీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.



హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీలో ప్రవహిస్తున్న వరద నీరు



మహదేవపురం చౌరస్తాలో చెరువును తలపిస్తున్న రోడ్డుపై నుంచి వెళ్తున్న వాహనాలు